సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 7 : డివిజన్ కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రెండు ఎకరాల ఆర్టీసీ ఖాళీ స్థలంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో ఆర్డీవో రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన పంచాయతీరాజ్, ప్రత్యేకాధికారుల సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఫ్లై ఓవర్ కింద అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలు జరుగకుండా చూడాలని, శివునిపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద, రైల్వే అండర్ బ్రిడ్జి కింద రోడ్ మరమ్మతులు చేపట్టాలన్నారు. రైల్వే ఫ్లై ఓవర్ కింద జంట పట్టణాలకు సంబంధించి కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వీస్ రోడ్‌పైన దుకాణదారులు కడుతున్న మెట్లతో వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, సర్వీస్ రోడ్‌పైన ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను షిఫ్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. బస్టాండు ఆవరణలో, శివునిపల్లి ట్రాక్ కింద కమ్యూనిటీ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో డీపీవో రంగాచారి, డీఎల్‌పీవో వెంకటప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యతోపాటు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

దేవరుప్పుల, ఫిబ్రవరి 7: విద్యార్థులు విద్యతోపాటు సత్ప్రవర్తన అలవర్చుకుంటే జీవితంలో రాణిస్తారని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి బైరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అతిథులుగా జఫర్‌గఢ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, డీఐఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివితేనే రాణిస్తారని అన్నారు. సాంస్కృతిక ప్రదర్శన అనంతరం విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కొడకండ్ల కళాశాల ప్రిన్సిపాల్ చాగంటి శ్రీనివాస్, అధ్యాపకులు కొలిపాక భాస్కర్, జినుగు అరుణాకర్, రాధిక, చైతన్య, హరితకుమారి, రహీమున్నీసా, రవీందర్, శశిధర్, భవానీ, ఉదయ్‌కుమార్, మహేశ్, శ్రీనివాస్, ఆదర్శకుమార్, వెంకటేశ్వర్లు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిలో గ్రామాన్ని ముందుంచాలి'

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 7 : అభివృద్ధిలో గ్రామాన్ని మండలంలోనే ముందుంచాలని ప్రత్యేకాధికారి కొండల్‌రెడ్డిని గ్రామస్తులు కోరారు. బుధవారం మండలంలోని శివునిపల్లి ప్రత్యేకాధికారిగా జిల్లా భూమి కొలతల అధికారి కొండల్‌రెడ్డిని పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ అనిత, ఎంపీటీసీ బూర్ల లతాశంకర్, యంజాల ప్రభాకర్, చిగురు విజయ్, దస్తగిరి, మేకల మల్లేశం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

WANTED HOSPITAL STAFF
★GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm
NTW-0344

పోయినది
నామ్‌దేవ్ మౌనిక, వయస్సు: 32, C/o. నామ్‌దేవ్ గణేష్, ఇం.నెం. 1-5-29, జమామసీద్, కాజీపేట్, హనుమకొండ జిల్లా, తెలంగాణ స్టేట్. నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. W1546912, తేది: 25-01-2024 రోజున కాజీపేట నుండి ఫాతిమా నగర్ వెళ్లే దారిలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపిన అడ్రసుకు తెలుపగలరు లేదా ఈ ఫోన్ నంబర్ 7386925757 కు తెలుపగలరు.

CHANGE OF NAME
I,KRUPAMMA KORLAPATI(Old Name), Residing at H.No.2-6-80, Shanthi Nagar, Circuit House Road, Nakkalagutta, Hanamkonda(M), Hanumakonda District-506001, Telangana State, have changed my name as KORLAPATI BENJAMIN KRUPAMMA(New Name) for all future purpose

CHANGE OF NAME
★I, G. VENKATA RAJA REDDY (Old Name), S/o. GANTA MOHAN REDDY, R/o. H.No. 1-1-956, Siddartha Nagar, Kazipet, Hanamkonda Dist., T.S., Here by declare that I have Changed My Name to GANTA VENKAT RAJI REDDY (New Name)
NTW-0348

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

డీసీసీబీ సేవలను వినియోగించుకోవాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- తరిగొప్పులలో నూతన బ్రాంచ్ ఏర్పాటు

తరిగొప్పుల, ఫిబ్రవరి 7: రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాంచిని బుధవారం డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్రంలోని అనేక మండలాల్లో కొత్తగా డీసీసీబీ బ్రాంచీలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. దీంతో రైతులకు సులభంగా రుణాలు అందుతున్నాయని వివరించారు. డీసీసీబీ చెర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ ఒకప్పుడు సహకార సంఘాల్లో రైతులు భాగస్వాములు కావాలని కోరినా చాలా మంది ముందుకు రాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సహకార సంఘాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి సొసైటీలను బలోపేతం చేసిందన్నారు. పంటల సాగుకు డీసీసీబీ బ్రాంచీలు రుణాలిస్తూ రైతులకు చేయూతనిస్తున్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ జొన్నగోని హరితా సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, డీసీసీబీ సీఈవో ఎండీ వజీర్‌సుల్తాన్, నోడల్ ఆఫీసర్ కోటేశ్వర్, బ్రాంచి మేనేజర్ చుక్క గణేశ్, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్‌నాయక్, ప్యాక్స్ డైరెక్టర్లు అర్జుల సుధాకర్‌రెడ్డి, సుంకరి రాజయ్య, పాండ్యాల రమేశ్, కిషన్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజు, నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, భూస యాదగిరి, చిలివేరు సంపత్, సుంకరి యాదగిరి, మేర్గోజు సుధాకర్, యూత్ అధ్యక్షులు మాల్యాల సుధీర్, ఖాతా టోని పాల్గొన్నారు.

తరిగొప్పులలో డీసీసీబీ బ్రాంచిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

వంటగ్యాస్ కనెక్షన్ల వివరాలు సేకరించాలి

కలెక్టర్ శివలింగయ్య

లింగాలఘనపురం, ఫిబ్రవరి 7 : 'ప్రజాపాలన'లో సబ్సిడీ వంటగ్యాస్‌కు ఎంతమంది దరఖాస్తు చేశారో సమగ్ర వివరాలు సేకరించాలని కలెక్టర్ శివలింగయ్య అధికారులకు సూచించారు. గ్రామసందర్శనలో భాగంగా మండలంలోని నెల్లుట్లకు బుధవారం ఆయన వచ్చారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల్లో సమగ్ర వివరాలు లేవని, ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు, ఆశవర్కర్లతో ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇదిలా ఉండగా నెల్లుట్లలోని 45మంది ఉపాధిహామీ కూలీలకు ఎనిమిది నెలల డబ్బులు ఒక్కొక్కరికీ రూ.30 నుంచి 40వేల వరకు రావాలని మాజీ సర్పంచ్ చిట్ల స్వరూపరాణీభూపాల్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన జిల్లా, మండల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు రోజుల్లో ఉపాధిహామీ కూలీలకు డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ లత, పంచాయతీ కార్యదర్శి రౌండ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

యాప్‌పై వివరిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

కు.ని శిబిరాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ సుగుణాకర్‌రాజు

31మందికి కు.ని ఆపరేషన్లు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)లో బుధవారం 31మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. డాక్టర్ సిద్ధారెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య విధానపరిషత్ అధికారి డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్‌రాజు పరిశీలించి మాట్లాడారు. కుటుంబ నియంత్రణ పాటిస్తేనే జనాభాను అరికట్టవచ్చన్నారు. ప్రభుత్వ దవాఖానల్లోనే నాణ్యమైన వైద్య సేవలందించేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు వేణుగోపాల్‌రావు, శ్రీదేవి, ఝాన్సీ, సౌజన్య, రూప, శిరీష, మహేశ్ పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో అధికారి తిరుమలరావు

వినియోగదారుడి నుంచి దరఖాస్తును స్వీకరిస్తున్న అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 7 : విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించి మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ వరంగల్ ఎఫ్‌ఏసీ చైర్మన్ తిరుమలరావు అన్నారు. బుధవారం మండలంలోని శివునిపల్లి రైతు వేదికలో శివునిపల్లి, జఫర్‌గఢ్ సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఏర్పాటు చేసిన పరిష్కార వేదిక కార్యక్రమానికి తిరుమలరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, లూజ్ వైర్లు, లో ఓల్టేజీ సమస్య, బిల్లుల సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీజీఆర్‌ఎఫ్ మెంబర్ అఫ్ ఫైనాన్స్ ఆర్ చరణ్‌దాస్, సీజీఆర్‌ఎఫ్ ఇండిపెండెంట్ మెంబర్ ఎన్ నరేందర్, ఎస్‌ఈ వేణుమాధవ్, డీఈ హుస్సేన్‌నాయక్, ఏడీఈ వంశీకృష్ణ, ఏఈ శివకుమార్, చంద్రమోహన్, రమేశ్, సబ్ ఇంజినీర్ రాంబాబు, వరుణ్, ఏఏవో స్వర్ణలత, లైన్‌మెన్ కాలురాం పాల్గొన్నారు.

గడ్డం సమ్మయ్య కుటుంబ సభ్యులతో అల్లు అర్జున్

గడ్డం సమ్మయ్యకు అల్లు అర్జున్ సన్మానం

దేవరుప్పుల, ఫిబ్రవరి 7: పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ బుధవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని తన నివాసానికి సమ్మయ్యతోపాటు అతడి కుటుంబ సభ్యులను ఆహ్వానించి ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ అంతరించి పోతున్న జానపద కళలను నేటికీ ప్రజలకు చేరువ చేస్తున్న సమ్మయ్యను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం ఆనందకరమన్నారు. సమ్మయ్య భార్య శ్రీరంజని, కుమారులు హిమగిరి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

'పరిహారం ఇవ్వకుంటే ఆందోళన కొనసాగిస్తాం'

జనగామ రూరల్, ఫిబ్రవరి 7: వడగళ్లవానతో జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇవ్వకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాసారపు కరుణాకర్ అన్నారు. జనగామలో చేపట్టిన రైతుల దీక్షలు బుధవారం మూడోరోజుకు చేరాయి. కరుణాకర్ మాట్లాడుతూ పంటలకు బీమా కల్పించాలని కోరారు. దీక్షలకు బీఎస్పీ నాయకులు ముక్క నర్సింగరావు, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల శేఖర్, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు మంతెన మణి, పండుగ నరేశ్ సంఘీభావం తెలిపారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

పాలకుర్తి, ఫిబ్రవరి 7: వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భారతీయ కిసాన్‌సంఘ్ కృషి చేస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయిని ఎల్లారెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ముత్తారంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూమండ్ల భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా కల్వల గోపిరెడ్డి ఎన్నికయ్యారు.

బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 7: బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్వప్నరాణి అన్నారు. మండల కేంద్రంలోని 13, 14 వార్డుల్లోని పిల్లల తల్లిదండ్రులకు, అంగన్‌వాడీ టీచర్లకు బాలల పరిరక్షణపై అవగాహన కల్పించారు. స్వప్నరాణి మాట్లాడుతూ అనాథ పిల్లలను గుర్తించి వారిని బాలసదనంలో చేర్పించాలని కోరారు. బాల్య వివాహాల నియంత్రణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఇన్నారెడ్డి, టీచర్లు టేకులపల్లి జంపయ్య, పాషా, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, శ్రీలత, కవిత, అరుణ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

క్వారీని రద్దు చేయించే బాధ్యత కాంగ్రెస్‌దే

- నెల రోజుల్లో టెండర్ రద్దు చేయాలి
- లేకుంటే ఆందోళన కొనసాగిస్తామని బీఆర్‌ఎస్ నాయకుల హెచ్చరిక

దేవరుప్పుల, ఫిబ్రవరి 7: మండలంలోని ధర్మాపురం రెవెన్యూ పరిధిలోని లకావత్ తండా శివారు వాన కొండయ్య గుట్టపై కొనసాగుతున్న క్వారీ అనుమతులను కాంగ్రెస్ నేతలు నెల రోజుల్లో రద్దు చేయించాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నేతృత్వంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు పల్లా సుందరాంరెడ్డి మాట్లాడుతూ 2022 సెప్టెంబర్‌లో టీఎస్ ఐపాస్ ద్వారా రోహిత్ మినరల్స్ అనే సంస్థకు ధర్మాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 37లో 4.85 హెక్టార్లలో మైనింగ్‌కు అనుమతి లభించిందన్నారు. ఈ గుట్టపై వానకొండయ్య లక్ష్మీనర్సింహస్వామి ఆలయంతోపాటు చుట్టూ సహజ వనరులుండడం వల్ల క్వారీతో కాలుష్యం నెలకొందన్నారు. పనులు ప్రారంభించేందుకు సదరు సంస్థ యత్నించగా కడవెండి, ధర్మాపురంలోని బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజలు అడ్డుకున్నారని ఆయన తెలిపారు. ఈ విషయం నాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దృష్టికి తేవడంతో క్వారీ అనుమతులు రద్దు చేయాలని నాటి సీఎస్‌కు లేఖ రాసి, సీఎం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. దీంతో పనులు నిలిచిపోయాయన్నారు. క్వారీ పనులను అడ్డుకున్న కడవెండి బీఆర్‌ఎస్ నాయకులు 14మందిపై సదరు కాంట్రాక్టర్ అక్రమ కేసులు పెట్టడంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్వారీ పనులు నిలిచిపోగా, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్ తిరిగి పనులు ప్రారంభించేందుకు ఉపక్రమించాడన్నారు. మరోవైపు రెండు రోజుల క్రితం అఖిలపక్షం పేర కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ నాయకులు క్వారీ పను లు జరగనివ్వమని, మాజీ మంత్రి ఎర్రబెల్లి క్వారీ అనుమతికి ఆజ్యం పోశారని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున క్వారీ అనుమతిని నెల రోజుల్లో రద్దు చేయాలని పల్లా సుందర్‌రాంరెడ్డి డిమాండ్ చేశారు. లేకుంటే కలిసొచ్చే పార్టీలు, రైతులతో మైనింగ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బస్వ మల్లేశ్, చింత రవి, కొల్లూరు సోమయ్య, సుడిగెల హనుమంతు, రాంసింగ్, మడికొండ ఎల్లయ్య, వంగ అర్జున్, జోగు సోమనర్సయ్య, బస్వ వెంకన్న, చింత సోమయ్య, తాటిపల్లి మహేశ్, ఆలకుంట్ల యాదగిరి, గడ్డం రాజు, కారుపోతుల యాదగిరి, తాళ్లపల్లి మహేశ్, గుండె రమేశ్, జక్కుల కుమార్, జోగు ఐలయ్య, గాదెర శ్రీకాంత్, పాషా, చింత శేఖర్, ఉప్పుల సామ్రాట్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 7: పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టె విజయ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి ఉద్యమ నేత కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. తాటి, ఈత వనాలకు భూములు కేటాయించారని గుర్తు చేశారు. తాను గతంలో రాజమండ్రి నుంచి 10 లక్షల గిరకతాటి మొక్కలను తెచ్చి పంపిణీ చేశానన్నారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్, మండల అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న, చిత్తలూరి నారాయణ, గిరగాని సమ్మయ్య, కోల లక్ష్మణ్, కమ్మగాని కొమురయ్య, తాళ్లపల్లి ఉప్పలయ్య, బిక్కి ఉప్పలయ్య, తాళ్ల సోమనారాయణ, పోశాల వెంకన్న, చెరుకు రాములు, గూడ దామోదర్, కమ్మగాని పరమేశ్వర్, మేరుగు ఉప్పలయ్య, పులి ప్రభాకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 7: మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం యాకయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని భరోసానిచ్చారు. దర్దేపల్లిలో గిరగాని యాకయ్య తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాలకుర్తిలో చిలువేరు సోమయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మూల వెంకటేశ్వర్లు, గిరగాని నర్సయ్య, గిరగాని సమ్మయ్య ఉన్నారు.

హరీశ్‌రావును కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 7: జనగామలో బుధవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును మండల నాయకులు కలిశారు. హరీశ్‌రావుకు స్వాగతం పలికి సన్మానించారు. రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు గంగం సతీశ్‌రెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, దూడల కనకయ్య, గుర్రపు బాలరాజు, ముశిని రాజుగౌడ్, మధుప్రసాద్, తిర్మల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆజీం, బాలచందర్, పూర్ణచందర్, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కట్కూర్ విద్యార్థిని

మ్యాక సౌమ్య

బచ్చన్నపేట, ఫిబ్రవరి 7: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని కట్కూర్ పాఠశాల విద్యార్థిని మ్యాక సౌమ్య ఎంపికైంది. హెచ్‌ఎం సంధ్యారాణి, పీఈటీ దేవాసింగ్ ఇందుకు సంబంధించిన వివరాలు బుధవారం వెల్లడించారు. ఈ నెల 6న జనగామలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సౌమ్య 100మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం పొంది సబ్ జూనియర్ అథ్లెటిక్ చాంపియన్ షిప్‌కు ఎంపికైందన్నారు. ఈ నెల 10న కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననుందని తెలిపారు.

విద్యుదాఘాతంతో బీఆర్‌ఎస్ నాయకుడి మృతి

యాదగిరి (ఫైల్)

నర్మెట, ఫిబ్రవరి 7: విద్యుదాఘాతంతో బీఆర్‌ఎస్ నాయకుడు మృతి చెందిన ఘటన మండలంలోని అమ్మాపురంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. అమ్మాపురానికి చెందిన బీఆర్‌ఎస్ బీసీసెల్ గ్రామ అధ్యక్షుడు సలేంద్ర యాదగిరి(45) నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున మిషన్‌తో జాలిలో ఇసుక పడుతుండగా విద్యుత్ వైర్ తలిగి షాక్ వచ్చి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నర్సయ్య (ఫైల్)

లింగాలఘనపురం, ఫిబ్రవరి 7 : మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని ఇద్దరు వ్యక్తులు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపెల్లికి చెందిన మరాటి నర్సయ్య(60) జనగామ చౌరస్తాలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని వరంగల్‌లోని దవాఖానలో చేర్చగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. ఇదిలా ఉండగా మరో ప్రమాదంలో గాయపడిన శ్రీకాంత్ మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

జనగామ రూరల్, ఫిబ్రవరి 7: విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని క్రీస్తుజ్యోతి కళాశాల డైరెక్టర్ పాదర్ విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. బుధవారం యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యకు పట్టంకట్టేలా ఇలాంటి తరగతులు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, వెంకటరమణ, సూర్య, సంధ్య, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, సరిత, నీలిమ, సుధీర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్
- పారిశుధ్యంపై గ్రామ సభలు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 7: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. మండలంలోని ఖిలాషాపురంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. ప్రతి రోజూ వీధి రోడ్లను శుభ్రం చేసి డ్రైనేజీల్లో పూడిక తీసి మురుగు నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి దీపక్‌కుమార్, తాజామాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్‌ను అధికారులు పాటించాలన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ఈఈ దామోదర్‌రావు, వైస్‌ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించారు. ప్రత్యేకాధికారుల బృందం గ్రామాల్లో పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించింది. తాగునీరు, వీధిదీపాల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వేణుగోపాల్, మసూద్, అరుణాఅయిలయ్య, సక్కుబాయి, నల్లగోని పుష్ప, ఆల్వాల రాధ, ప్రత్యేకాధికారులు వినోద్‌కుమార్, రఘురామకృష్ణ, విద్యాకర్‌రెడ్డి, రామారావు, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు అనిల్‌లాజ్, రేవతిగౌడ్, రూపాచైతన్య, కల్యాణి, ప్రశాంత్‌ఆచార్య, సౌజన్య, ప్రశాంత్, కిరణ్, మధు, ఉపేందర్, భాను పాల్గొన్నారు.

రఘునాథపల్లి : ఖిలాషాపురంలో పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

పాలకుర్తి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ నల్ల నాగిరెడ్డి

పాలకుర్తిలో..

పాలకుర్తి : గ్రామాల్లో పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. పారిశుధ్యంపై స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకాధికారులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో పాలకుర్తి ప్రత్యేక అధికారి, మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి జయంతి, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : దేవరుప్పుల, ధర్మగడ్డ తండా, ధర్మాపురంలో నిర్వహించిన గ్రామ సభల్లో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజానికి పారిశుధ్యం ముఖ్యమైనదన్నారు. ఎంపీడీవో ఉమామహేశ్వర్, తహసీల్దార్ హుస్సేన్, కార్యదర్శులు వెంకన్న, అమరేందర్ పాల్గొన్నారు.

గూడూరులో పర్యటించిన అదనపు కలెక్టర్

పాలకుర్తి రూరల్ : మండలంలోని గూడూరులో చేపట్టిన పారిశుధ్య పనులను అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు గ్రామస్థాయిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామన్నారు. సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. డీఆర్‌డీవో, మండల ప్రత్యేకాధికారి మొగిలప్ప, గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీడీవో వనపర్తి అశోక్‌కుమార్, కార్యదర్శి కేమిడి లింగయ్య ఉన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను ప్రజలు పండుగలా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఆర్డీవో మొగిలప్పతో కలిసి ఆయన మాట్లాడారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను కోరారు.